RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 88 పేజీలు - 08 మంగళవారం 24 ఫిబ్రవరి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

### రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి

### దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం

### డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. **మిగతాది 2లో...**

## దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

### సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం

### మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి

### అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల



**తొలి అక్షరం/వాషింగ్టన్,ఫిబ్రవరి 23:** దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. **మిగతాది 2లో...**

## పలు జిల్లాల్లో వడగళ్ల వాన

### పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం -పంటలకు తీవ్రంగా నష్టంతో రైతుల ఆందోళన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. **మిగతా 2లో...**

## అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

### విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ

### జిఎంఆర్,ఫిక్కీ సంస్థలతో ఒప్పందం

### ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, **మిగతాది 2లో...**

## బీహార్‌లో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్ట్

### రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ, **మిగతా2లో...**

## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత

### కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం **2లో...**

## జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

### జోగులాంబ గద్వాల జిల్లాలో రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత

### భవిష్యత్తులో జోగులాంబ జిల్లా నుంచే కార్యక్రమాలు చేపడతామని హామీ

### నడిగడ్డను బీఆర్ఎస్ మోసం చేసిందన్న కవిత




## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం

### పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం

### పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడి

### ఈ నెల 26 నుంచి 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం

### జిల్లాలు, లోక్ సభ సభ్యుల వారీగా ఇన్‌ఛార్జుల నియామకం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జనసేన తెలంగాణ విభాగం ప్రకటన విడుదల చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించాలని **మిగతా 2లో...**

## రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

### ఇప్పటికే నలుగురు మృతి..మరో నలుగురి పరిస్థితి విషమం

### పాలవ్యాపారి గణేశ్ అరెస్ట్.. పరీక్షలకు పాల నమూనాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో **మిగతాది 2లో...**

## హైదరాబాద్ మెట్రో పూర్తిగా ప్రభుత్వ స్వాధీనం

### ఎల్ అండ్ టీతో సూత్రప్రాయంగా గత ఏడాది ఒప్పందం

### రూ.13 వేల కోట్ల రుణాలను బదలాయించుకోనున్న ప్రభుత్వం



# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

(మొదటి పేజి తరువాయి

ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

(మొదటి పేజి తరువాయి

భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్ధిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్ధిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. నష్టాలను అంచనా వేయడానికి సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాల్లో నివేదికలు సేకరిస్తున్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

(మొదటి పేజి తరువాయి

వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి




దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ఃఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం.

## అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

(మొదటి పేజి తరువాయి

గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్ట్రీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం-పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీహార్‌లో ఐపీఎస్ అధికారిసునీల్ నాయక్ అరెస్ట్

(మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో వేధించినట్లు నమోదైన 'థర్డ్ డిగ్రీ' కేసులో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను బీహార్‌లో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ కేడర్‌కు చెందిన సునీల్ నాయక్.. వైసీపీ హయాంలో డిప్యూటేషన్‌పై సీఐడీలో పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన బీహార్ వెళ్లిపోయారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ పాత్రపై ఫిర్యాదు చేయడంతో విచారణకు రావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బిహార్ రాష్ట్రంలో ఐజీగా విధులు నిర్వహిస్తున్న సునీల్ నాయక్‌ను పట్టుకునేందుకు ఏపీ పోలీసుల బృందం పట్నా వెళ్ళింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆయన స్పందించకపోవడంతో పోలీసులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సునీల్ నాయక్ ఏపీ సీఐడీలో ఐజీగా డిప్యుటేషన్‌పై పనిచేశారు. 2021లో రాజద్రోహం కేసులో తనను అరెస్టు చేసిన సమయంలో, సీఐడీ కస్టడీలో ఉండగా తనపై సునీల్ నాయక్ నేతృత్వంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. తన కాళ్లపై తీవ్రంగా కొట్టడం, మానసికంగా వేధించడం వంటి చర్యల్లో సునీల్ నాయక్ కీలక పాత్ర పోషించారని రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సునీల్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్న వెంటనే ఏపీ పోలీసులు బిహార్ ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం అందించారు. పట్నాలోని స్థానిక కోర్టులో ఆయనను హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ కోరారు. కోర్టు అనుమతి లభించడంతో ఇవాళ రాత్రికి ఆయనను విమానంలో లేదా రోడ్డు మార్గంలో గుంటూరుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ అరెస్టుతో ఏపీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత ప్రభుత్వ హయాంలో అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందనే సంకేతాలు ఈ ఘటనతో స్పష్టమవుతున్నాయి. ఈ కేసులో మరికొందరు ఉన్నతాధికారులు కూడా విచారణను ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం

(మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ నిర్ణయించారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు.జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

## రాజమండ్రిలో పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

(మొదటి పేజి తరువాయి

మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణెళిష్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది.

## హైదరాబాద్ మెట్రోపూర్తిగా ప్రభుత్వ స్వాధీనం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :**

హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం ఈరోజు నిర్ణయించింది. మెట్రో రైలు స్వాధీనంపై ఇదివరకే ప్రభుత్వం ప్రకటన చేసింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావులతో ఈ ఉపసంఘాన్ని నియమించింది. గత సంవత్సరం సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో ఎల్ అండ్ టీకి రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా చెల్లించాలని, రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోవాలని అవగాహనకు వచ్చాయి. నాటి నుంచి స్వాధీన ప్రక్రియ ప్రారంభమైంది.

## జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 23 :**

బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు.కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు. జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు.సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు.నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు.

# వికాస్ హైస్కూల్‌లో ఘనంగా “సమ్మర్ డే“వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వికాస్ హైస్కూల్ లో సోమవారం “సమ్మర్ డే “వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయులు మధ్య అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు.వేసవి తాపాన్ని మర్చిపోయేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని కొనియాడారు.చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులకు వేసవి సెలవులకు ముందు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఉద్దేశంతో ఈ సమ్మర్ డే వేడుకలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు వేసవి వస్త్రధారణలో హాజరై సందడి చేశారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆటపాటలు పిల్లలను ఆకట్టుకున్నాయి.వేసవి పానీయాలు,పండ్లతో విద్యార్థులు విందును ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి, శ్రీలత, ప్రిన్సిపల్స్ వేణుమాధవ్,నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం లయన్స్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్ పుట్టినరోజు సందర్భంగా బృందావన్ గార్డెన్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ పనులు చేసే కార్మికులకు దుప్పట్లు,జ్యూట్ బ్యాగులు పంపిణీ చేసి అన్న ప్రసాద వితరణ చేశారు. దంతాలపల్లికి చెందిన కాలు లేని వికలాంగుడు ఉపేందర్ కు ట్రై సైకిల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీనరసింహారావు,జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మటి వెంకటరెడ్డి, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు, బిజెడ్సి ప్రతాపనీ వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, పెద్ద వంగర పాస్ట్ ప్రెసిడెంట్ సిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదుపై వాలంటీర్లకు అవగాహన



**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 23:** దంతాలపల్లి రైతు వేదికలో పంట నమోదు ప్రక్రియపై ప్రైవేటు వాలంటీర్లకు అవగాహన సదస్సు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం పై ఏవో వాహిని అధ్వారంలో జూమ్ మీటింగ్ ద్వారా వాలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు సాగు వివరాలను పక్కగా నమోదు చేయాలని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు దీక్షిత్ ఉదయ్ శిరీషలతోపాటు వివిధ గ్రామాల వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి: హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

**తొలి అక్షరం/హన్మకొండ, ఫిబ్రవరి23:**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను అధికారులు పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఇతర అధికారులతో కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 165 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని పి ఐ ఓ లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు కూడా పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పబ్లిక్ డోమైన్ లో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల త్యాగాలను గుర్తుంచుకోవాలి







### ● లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** తల్లిదండ్రుల యాగాలను సంతానం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు.పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాకిరాలహరి ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాకిరాల అనసూర్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సోమారం గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పదిమంది నిరుపేదల గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులకు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్, ప్లేట్లను పంపిణీ చేశారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాకిరాల హరి ప్రసాద్ సహకారంతో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 300 విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...తల్లిదండ్రులను గౌరవించినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు.స్వార్థం లేకుండా పిల్లలను పెంచేది తల్లిదండ్రులేనని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాల్సిన కనీస విషయాలను తెలియపర్చాల్సిన అవసరం ఉందని,సమాజంలో తల్లిదండ్రులకు, గురువులకు, కుటుంబానికి,మన చుట్టూ వుంటే బాహ్య ప్రపంచానికి ఏరకమైన గౌరవాన్ని అందించాలన్న విషయాలను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలన్నారు.కాకిరాల హరిప్రసాద్ తల్లి అను సూర్యమ్మ జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని, మరణానంతరం వారి త్యాగాలకు విలువనిచ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం తమ్మెర విశ్వేశ్వరరావు,తమ్మెర లక్ష్మీనరసింహారావులు ఒక్కొక్కరు రూ. 25 వేల విరాళం చొప్పున రూ.50 వేలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరవెల్లి లింగమూర్తి,ట్రస్ట్ చైర్మన్ కాకిరాల అమృత్ కుమార్, కుటుంబ సభ్యులు కాకిరాల రామారావు,కాకిరాల నరసింహారావు,లయన్స్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు,బిఆర్ఎస్ నాయకులు కుందూరు తిరుమల్ రెడ్డి, వీరభద్రరావు,ఎస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్, గ్రామ ఉప సర్పంచ్ గాంధారి రామచందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సహదేవ్,మాజీ సర్పంచ్ సంపత్,పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ,మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు సిరికొండ విక్రమ్ కుమార్, సభ్యులు సురేష్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం సహృదయంతో ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

### - ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తమ రెడ్డి.

### - నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.








**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ, తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల దృష్ట పరీక్షలకు సంబంధించిన పరికరాలను అందించిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తమ రెడ్డి.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగ నెక్కొండలో విద్యాభ్యాసం చేస్తున్నటువంటి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి మంచి భవిష్యత్తు కోసం,వారి బంగారు జీవితాల కోసం తమ గొప్ప మనసుతో ఆశీర్వదిస్తూ తమ సొంత ఖర్చులతో పేద విద్యార్థులకు పరీక్షలకు సంబంధించినటువంటి పరికరాలను అందించిన చల్లా రగోత్తమ రెడ్డి కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు.అనంతరం ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోతం రెడ్డి మాట్లాడుతూ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రేపటి భవిష్యత్తు సబ్జెక్టుల మాదిరిగానే జీవితం మలుపులు తిరుగుతుంది. కాబట్టి రాబోయే భవిష్యత్తు కూడా మారుతుంది. ప్రతి ఒక్క విద్యార్థి స్వయంకృషితో, ఏకాగ్రతతో సొంత తెలివితేటలతో బుద్ధిగా చదువుకొని భవిష్యత్తులో బంగారమైనటు భవితన్యాన్ని తీర్చిదిద్దుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

# కుల దురహంకారంతో రెండు నెలల చిన్నారిని హత్య చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలి







### సిపిఎం ఆధ్వర్యంలో వెల్లంకిలో నిరసన

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో గుడిలోకి ప్రవేశిస్తున్న రజక సామాజిక వర్గానికి చెందిన కీర్తన కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పాపను హత్య చేసిన గ్రామ పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. వెల్లంకి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కేంద్రంలో సిపిఎం కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం పేరుతో రాష్ట్రంలో అనేక చోట్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్న పాలకులు నిమ్మకు నీరతునటు వివరించడం సరికాదని మనువాదం పేరుతో మతం పేరుతో కిందివర్గాల వారిని అంటరాని వాళ్ళుగా చూడడం వారిపై దాడులు చేయడం గత కాలం నుండి వస్తుందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుల దురహంకార హత్యలు జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేతగానితనంతో ఇలాంటి హత్యలు జరుగుతున్నాయని ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలని కులతత్వాన్ని దూరం చేయాలని రెండు నెలల పాపను హత్య చేసిన గ్రామ పెత్తందారులపై హత్య కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి కీర్తన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని అన్నరు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, గన్నెబోయిన విజయ భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత, గొరిగే సోములు, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, ఎండీ రషీద్, వెల్లంకి గ్రామ నాయకులు కర్రె సంతోష్, ఆవనగంటి స్వామి,బర్ల బాబురావు,ఎర్రోళ్ళ నర్సింహా, తాటిపాముల సంతోష,తాటిపాముల మహేష్,కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వనిత, ఆవనగంటి వెంకటమ్మ, తాటిపాముల నవీన్, కరకంటి మల్లయ్య, పున్న దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కవులను గుర్తించిన నోముల కుమార్



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** తెలంగాణ సాహితీ కవులు, రచయితల రాష్ట్రవ్యాప్త సంఘం. ఫిబ్రవరి 21, 22 తేదీలలో దశాబ్ది ఉత్సవాలు హైదరాబాదులో జరిగినవి. అందులో పలువు పుస్తకాలు ఆవిష్కరించబడినవి. తెలంగాణ సాహితి,గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ తరఫున "గోలకొండ కలాలు " అనే పుస్తకం ఆవిష్కరించబడింది. దీనికి ప్రచురణకర్తగా నీర్నెముల గ్రామం నుండి నోముల కుమార్ తమ సహాయ సహకారాలు అందించి,అచ్చు వేయించారు. రెండు నెలలుగా 78 మంది కవులు తమ మెదడుకు పని చెప్పి, తరతరాలుగా నిలబడే ఒక విలువైన పుస్తకానికి రూపురు ఇచ్చారు. వందలాది మందిని ఆలోచింపజేసి, చైతన్యాన్ని నింపే, ఈ బృహత్ కార్యానికి కారణమైన నోముల కుమారు కి, రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది తెలిపింది.ఆ సభలో వారిని సత్కరించ వలసి ఉంది. అయితే తన అన్న కూతురు పెండ్లి ఒత్తిడిలో పడి, వారు రాలేక పోయారు. ఒక గొప్ప కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకుగాను సభలో పాల్గొన్న పలువురు వక్తలు వారిని అభినందించారు. వారికి నా తరఫున కూడా ధన్యవాదాలు. ఏభూషి నరసింహ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, తెలంగాణ సాహితి.

# హైకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారుడు రెబ్బాస్ రాములు





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** ఉద్యమకారులకు సానుభూతిగా హైకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారుడు రెబ్బాస్ రాములు ధన్యవాదాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణాలు త్యాగం చేసి రాత్రింబవళ్లు ఉద్యమాలు చేసి అనేకమంది ఆర్థికంగా కోల్పోయి ఇతర రాష్ట్రాలకు వలసలు పోయినారని,గత ప్రభుత్వం కానీ,ఈ ప్రభుత్వం కానీ ఎలాంటి సహకారం, చేయూతనివ్వకున్న హైకోర్టు ఉద్యమకారులకు ఇచ్చిన తీర్పు సంతోషకరంగా ఉందన్నారు. అభయహస్తం స్కీమ్ క్రింద అప్లై చేసుకున్న ఉద్యమకారులకు ఎనిమిది వారాలలో ఇండ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలంటూ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బాల్య మిత్రుడికి ఆర్థిక సహకారము...



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** తేదీ 28. 12.2025. రోజున లిబోడిగే నరేష్ గౌడ్ (శోభానాద్రిపురం)అకాల మరణం చెందడం జరిగినది. వారి కుటుంబానికి ఆర్థికంగా తమవంతు సహాయముగా మిత్రులు, తన తోటి చదువుకున్న విద్యార్థులు...7వ తరగతి,10వ తరగతి (2005-06),ఇంటర్ బ్యాచ్, అందరూ కలిసి 63000 రూపాయలు వారి యొక్క పిల్లల పేరు మీద డిపాజిట్ చేయడం జరిగినది.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలోని పాలెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు,యాస మహేష్ రెడ్డి అమ్మమ్మ ఇమ్మిరెడ్డి లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నం,మాచర్ల శేఖర్,యాదగిరి,సోమయ్య, నరేష్,మధు,లెనిన్,తదితరులు పాల్గొన్నారు

# జమాండ్ల బక్కమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**● మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలిఅక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని దీక్షకుంట్ల గ్రామ సర్పంచ్ జమాండ్ల భూలక్ష్మి అత్త అయిన జమాండ్ల బక్కమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏసిపి అడ్వకేట్ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి నవీన్,మెరుగు కుమారస్వామి, కొయ్యడ రాంబాబు, చీర కిరణ్,రావులపల్లి రాజు, స్వామి పతంగి సాయికుమార్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వారంతపు (సంత )అంగడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ కుమార్



**తొలిఅక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో సాయంత్రం రామాలయ గుడి ప్రాంగణం లో అంగడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ కుమార్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి మధు సార్, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, కోలా రజిత, మాజీ సర్పంచ్ ఇడంపాక ప్రకాశం, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము దయాకర్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇడంపాక అన్వేష్, సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, గుంటుక కుమార్, చీకటి సాంబయ్య, సముద్రాల అశోక్, తాత సుధాకర్, అంగోతు రాజ్ కుమార్, వార్తక వ్యాపారులు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి క్షీరాభిషేకం




**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి, 23:** వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాలాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట కట్టుబడి సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ సలహాదారులు చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, వార్డు మెంబర్ బత్తిని నాగేష్ గౌడ్, పంజాల రమేష్, కదిరేని స్వామి, మల్ల వెంకటేశం, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు నీలమ్మ, ఐటి పాముల పుష్ప, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల యాదగిరి, చిన్న యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, సుంకి కృష్ణమూర్తి, సుంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# ఫీజులు చెల్లించకపోయినా ఇంటర్ హాల్‌టికెట్లు జారీ చేయాలి

**రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయకార్యదర్శి కె.శివ కుమార్ డిమాండ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** తెలంగాణలో ఈనెల 25నుంచి ఇంటర్ పరీక్షలు.. సుమారు 10 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఫీజులు కట్టలేదని సాకుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచి మానసిక ఇబ్బంది పెట్టొద్దని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయకార్యదర్శి కె.శివకుమార్ హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఫీజులు చెల్లించకపోయినా వెంటనే హాల్‌టికెట్లు జారీ చేయాలని ఇంటర్ బోర్డు అధికారులకు డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాల్లో తక్షణ తనిఖీలు నిర్వహించాలని కోరారు.

# కడెం ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు ఘటిక విజయ్ కుమార్



**తొలిఅక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి1958 నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులకు సాగునీరు అందిస్తున్న కడెం ప్రాజెక్టును రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, పెరిక విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, కోకాపేట భవన నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ చుంచు ఊశన్న, రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, కోశాధికారి సందెల లింగం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చుంచు భూమన్న తదితరులు సందర్శించారు. నిర్మల్ జిల్లా పెరిక సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులను జిల్లా నాయకులు కడెం ప్రాజెక్టు సందర్శనకు తీసుకెళ్లారు. ప్రాజెక్టులోని మొత్తం 18 గేట్లను, ప్రాజెక్టు తూములను, కాల్వలను నాయకులు సందర్శించారు. ఎస్.ఆర్.ఎస్.పి. నుంచి అనుసంధానం అయ్యే సరస్వతి కాలువను తిలకించారు. కడెం ప్రాజెక్టు నుంచి గోదావరి నదికి నీరు వెల్లే మార్గాన్ని పరిశీలించారు. నిజాం ప్రభుత్వంలోనే డిజైన్ చేసి, ఎత్తయిన కొండల మధ్య ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. నిల్వ ఉన్న నీరు స్థానికంగా దాదాపు 600 ఎకరాలకు సాగునీరుగా ఉపయోగపడుతుంది. వర్షాకాలంలో కడెం ప్రాజెక్టు ద్వారా చాలా పెద్ద మొత్తంలో నీరు గోదావరిలోకి చేరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటగా నిండే ప్రాజెక్టుగా, గోదావరికి మొదట స్వాగతం చెప్పే ఉపనదిగా కడెం నిలుస్తుంది.ఎ

# గ్రామ యువత పెద్దల సహకారంతో నిర్మించిన స్టేజి గ్రామ ఐక్యతకు నిదర్శనం




**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన హనుమాన్ యూత్ అసోసియేషన్ (Regd. No.160/2013) ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన సాంస్కృతిక వేదిక (స్టేజి)ను తొలగించవద్దని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆఫీసులో సోమవారం వినతి పత్రం సమర్పించారు.గ్రామంలోని పాత పాఠశాల ప్రాంగణంలో సంఘం స్వచ్ఛందంగా నిర్మించిన ఈ వేదిక గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తుల సమావేశాలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతోందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. గ్రామ యువత, పెద్దల సహకారంతో నిర్మించిన ఈ స్టేజి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.విద్యా, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఈ వేదిక ఎంతో అవసరమని, దీనిని తొలగిస్తే గ్రామంలో జరిగే కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేజిని యథాతథంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు.గ్రామ సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలగకుండా అధికారులు సహకరించాలని సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ఫర్టిలైజర్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలి...

**● పాతపద్ధతిలోనే యూరియా పంపిణీ చేపట్టాలి: సిపిఎం డిమాండ్.**




**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి,23:** ప్రభుత్వం తీసుకువచ్చిన ఫర్టిలైజర్ యాప్ తో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాప్ ను తొలగించి పాత పద్ధతిలో యధావిధంగా సింగిల్ విండో కేంద్రాలు, మరియు ప్రభుత్వ లైసెన్స్ కలిగిన షాపుల ద్వారా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రాస్తారోకో నిర్వహించారుఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య ,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను అందిస్తామని తీసుకున్న నిర్ణయం అనాలోచిత నిర్ణయమని దీంతో అనేకమంది నిరక్షరాస్యులుగా ఉన్న రైతులు యాప్ లను వాడుకొని యూరియాను పొందడానికి అవకాశం లేకుండా ఉందని మరొకవైపు దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది మధ్య దళారీలు తమ ఇష్టానుసారంగా అనేకమంది పెద్దపెద్ద భూస్వాములకు తమకు ఎక్కువ ఎరువులను కొనుగోలు చేసే వారికి యూరియాను అందిస్తుండడంతో పేద,చిన్న,సన్న కారు రైతులను తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ప్రభుత్వ సింగిల్ విండో కేంద్రాలు మరియు లైసెన్సు కలిగిన షాపుల ద్వారా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు మరోవైపు రైతులకు ప్రస్తుతం పొట్టదశకు చేరువైన పొలాలకు యూరియా అవసరం ఉండగా సక్రమంగా యూరియా అందకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతూ షాపుల వద్ద పడికాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందని వెంటనే పాత పద్ధతిలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కవిడే సురేష్, దుబ్బ లింగం,బూడిద మనమ్మ,నాయకులు మంగ బాలయ్య,చెరుకు జంగయ్య, కొండూరు సత్తయ్య,బొక్క వెంకటరెడ్డి,శీలం ఇందిర, కందగట్ల సాయి రెడ్డి,తుమ్మల నరసింహారెడ్డి,ఈర్ల రమేష్, మంగ నరసింహ,చెరుకు స్వామి, మారబోయిన ముత్యాలు, దయ్యాల సత్తయ్య,గంగాపురం వెంకటేశం,ఎడవెల్లి రాములు, నరసింహ, సత్తయ్య,కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధికి సంకేతము బిజెపి మండల అధ్యక్షుడు



**తొలి అక్షరం/వలిగొండ, ఫిబ్రవరి, 23:** కేంద్రంలోని బిజెపి సర్కార్ గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధితో సాధ్యమని పల్ల ప్రగతి చక్రాలను, ముందుకు తీసుకెళ్లే విధంగా, అన్ని రంగాలలో, అభివృద్ధి చేయడం కోసం, 387 కోట్లు రిలీజ్ చేశారు, 2026 బడ్జెట్లో ఇప్పటివరకు, 647 కోట్లు, తెలంగాణ గ్రామాల అభివృద్ధి కొరకు, నిధులు విడుదల చేసినందుకు, వలిగొండ బిజెపి మండల అధ్యక్షుడు, బోల సుదర్శన్ సంతోషం వ్యక్తం చేశారు, రాబోయే రోజులలో, బిజెపిని ఆదరించి, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ఈ సందర్భంగా మాట్లాడారు.

# దేశ సంపదను అమెరికాకు తాకట్టు పెడుతున్న మోడీ

## మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటం నడపాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్

### వెల్లంకి గ్రామంలో ప్రారంభమైన సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** ప్రపంచ దోపిడీదారి అమెరికాకు భారత సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఈ చర్యను దేశమేలు కోరే వారంతా ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. వెల్లంకి గ్రామంలో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక రఘురామ ఫంక్షన్ హాల్ లో ఉత్సహ పూరితంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన రాజకీయ శిక్షణ తరగతులకు బోధకుడిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తూ ఆధిపత్యం చెలాయిస్తుందన్నారు. అపార ఖనిజ సంపద చమురు నిల్వలు ఉన్న దేశాలను ఆక్రమించుకునేందుకు బహిరంగంగా ఆయా దేశ అధ్యక్షులను నిర్బంధిస్తూ అంతర్జాతీయ న్యాయ చట్టాలను తుంగలో తొక్కుతుందన్నారు. ఆయుధ వ్యాపారాన్ని కాపాడుకునేందుకు దేశాల మధ్య యుద్ధాలను సృష్టించి యదేచ్ఛగా ఆయుధాలను సరఫరా చేస్తూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటుందన్నారు.ప్రపంచ దేశాల గమనాన్ని చిన్నా భిన్నం చేస్తూ ఆధిపత్యం చెలాయిస్తూ యుద్ధోన్మాదాన్ని సృష్టిస్తున్న అమెరికాకు విశ్వగురువు అని చెప్పుకునే భారత ప్రధాని ఈ దేశ సంపదను చీకటి ఒప్పందాలను కుదుర్చుకొని తాకట్టు పెడుతున్నారని అన్నారు. ఏప్స్టిన్ ఫైల్స్ లో మోడీ పేరు ఉన్నందున భయాందోళనతో పార్లమెంటులో కనీసం చర్చ కూడా పెట్టకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేలా అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అంతర్జాతీయ, జాతీయ పరిణామాలను నిత్యం అవగాహన చేసుకొని ప్రజలను చైతన్యం చేసి పోరాటం చేయడంలో ముఖ్యపాత్ర వహించాలని పిలుపునిచ్చారు.**కుల దురహంకారంతో చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి – సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్**శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందిన ప్రస్తుత కాలంలో అదే స్థాయిలో కులం,మతం అస్తిత్వ వాదాలు ప్రజల మధ్య వైశాల్యాలను సృష్టిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. సిపిఎం మండల శిక్షణ తరగతుల్లో కులం,మతం అస్తిత్వవాదం పరిష్కార మార్గాలు అనే అంశంపై బోధిస్తూ అతిపెద్ద రాజ్యాంగం రాసుకున్న దేశంలో మతం,కులం పేరుతో దాడులు విశృంకలంగా సాగుతున్నాయని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో కులం పేరుతో పెత్తందారులు దేవుడి దర్శనానికి వెళ్లిన రజక వర్గానికి చెందిన కీర్తన కుటుంబంపై దాడి చేసి రెండు నెలల పాపని హత్య చేయడం జరిగిందని అసమానతల భారతానికి నిదర్శనం ఈ ఘటన అని అన్నారు. దోషులను వెంటనే శిక్షించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కులం పేరుతో జరిగే హత్యలపై పాలకవర్గాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, గన్నెబోయిన విజయ భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత, గొరిగే సోములు, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, ఎండీ రషీద్, వెల్లంకి గ్రామ నాయకులు కర్రె సంతోష్, ఆవనగంటి స్వామి,బర్ల బాబురావు,ఎర్రోళ్ళ నర్సింహా, తాటిపాముల సంతోష,తాటిపాముల మహేష్,కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వనిత, ఆవనగంటి వెంకటమ్మ, తాటిపాముల నవీన్, కరకంటి మల్లయ్య, పున్న దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

---

# గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో భోజనంపై విద్యార్థినుల ఆందోళన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ, అధికారులకు కఠిన ఆదేశాలు

### ఎమ్మెల్యే గారి సందర్శనతో ఆందోళన విరమించిన విద్యార్థినిలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** పాలకుర్తి మండలంలోని గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు సోమవారం హాస్టల్ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని, నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, పలు రోజులుగా సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటోందని, చదువుపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు.విషయం స్థానిక శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించిన వారు, నేరుగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థినితో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ వంటశాలను పరిశీలించి, ఆ రోజు సిద్ధం చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు, హాజరు పట్టికలు తదితర పత్రాలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, గూడూరు హాస్టల్ పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియజేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం విద్యార్థుల సంక్షేమం. అందుకు అనుగుణంగా హాస్టళ్లలో ఆహారం, వసతి, పరిశుభ్రత విషయంలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే తక్షణ స్పందనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆహార నాణ్యత, నిర్వహణ విధానంపై అధికార యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విద్యార్థినుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలు ఇతర హాస్టళ్లకు కూడా మార్గదర్శకంగా నిలవనున్నాయి.

---

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** పాలకుర్తి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు హాజరై ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా మహరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గారు గిరిజన సమాజానికి మార్గదర్శకులు, సమానత్వం, సేవా భావం, ధైర్యసాహసాలకు ప్రతీక అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



గారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గారి ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహరాజ్ గారి బాటలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా పాలకుర్తి మండలంలో సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ మండలాల అధికారులు, చైర్మన్ లు, వైస్ ఛైర్మన్ లు, నూతన సర్పంచులు, గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

---

## విజయీభవ నూతన కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి)కి అభినందనలు




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** "షాద్ నగర్ పురపాలక సంఘం 27వ వార్డు కౌన్సిలర్ గా నూతనంగా ఎన్నికైన నా ఆత్మీయ మిత్రులు, నిరంతరం ప్రజా సేవలో తపించే వ్యక్తి మురళీమోహన్ (అప్పి) గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీపై నమ్మకంతో వార్డు ప్రజలు అందించిన ఈ విజయం, మీ నిబద్ధతకు మరియు సేవా గుణానికి నిదర్శనం రాబోయే రోజుల్లో 27వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో మీరు ముందుంటారని ఆశిస్తున్నాను. మీ నాయకత్వంలో వార్డు మరింత అభివృద్ధి పథంలో పయనించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.అని సామాజిక కార్యకర్త నీల రవీందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాజవాడ యశ్వంత్ రాజ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయం అందించిన యువ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 23:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోఅకాల మరణం చెందిన రాదారపు ఆగమ్మ మృతుదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గర్ధాస్ విక్రమ్ సర్పంచ్, యువనాయకులు సింగణబోయిన గణేష్ లి యాదవ్ 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, కాటపల్లి యాదయ్య, మందడి విధ్యాసాగర్ రెడ్డి, రాస వెంకటేష్ ,మందడి శ్రీధర్ రెడ్డి,రవ్వనర్సింహా,ఈర్లపల్లి మల్లయ్య , పగుడాల రామచంద్రం,సింగణబోయిన జంగయ్య, సింగణ బోయినసత్యనారాయణ,చిన్నపాక సురేష్,గర్ధాస్ కరుణాకర్, జిట్టబోయిన వెంకటేష్,నక్క వెంకటేష్, కాటపల్లి మహేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి వెంకటేష్ , ఈర్లపల్లి రమేష్, నీరుడు నరేష్,కాటపల్లి రమేష్ ,కంబాలపల్లి శ్రీశైలం, గడ్డం సాయి, శివగల్ల జ్ఞానేశ్వర్, నల్ల రమేష్, మాధం నగేష్, రాస సత్తయ్య ,మట్ట యాదయ్య, సింగణబోయిన మల్లేశం, రాదారపు శంకరయ్య,రాధారపు సిద్దయ్య, పావురాల ఐలయ్య, రాధారపుమల్లేశం, రూపనిబాలు,రాదారపు సంగీత పాల్గొన్నారు.

## సంచార చేపల విక్రయ వాహనాన్ని ఘనంగా ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బా తండా గ్రామానికి చెందిన భూక్య వెన్నలాకు చెందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ఘనంగా ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా బలాన్ని అందిస్తున్నాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించగలరని వారు పేర్కొన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత మరియు మహిళలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు అందించడం ఎంతో ఆనందదాయకమని, ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. భూక్య వెన్నలాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె వ్యాపారం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు..

# అక్రిడిటేషన్ కార్డులపై ఆగ్రహం.. రంగారెడ్డి కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా

**పార్టీల పంచాయతీలకు జర్నలిస్టులు బలి.. టీడబ్ల్యూజేఎఫ్ కే.పి ఆరోపణలు**

**జీఓ 252 వ్యతిరేకంగా డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం సమర్పణ**

**కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలి వచ్చిన జిల్లా మరియు నియోజవర్గం జర్నలిస్టు**

**జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. **భారీగా తరలిన జర్నలిస్టులు..** అక్రేడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కా కుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, మహేష్, సాయినాథ్ రెడ్డి, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్,వానరసి జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్‌లకు సన్మానం

**● షాద్ నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో....**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్ గౌస్ లను షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా ఆధ్వర్యంలో తాలూకా జేఏసీ చైర్మన్ ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి కరుణాకర్, గ్రంథాలయ శాఖ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, బాదేపల్లి సిద్ధార్థ, అర్జునప్ప,టెలిఫోన్ వెంకటయ్య, హెల్త్ అడ్వైజర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, గోర్ల రాము,ఆర్టీసీ అర్జున్ కుమార్, వీరమల్లు బాలస్వామి,ఎర్ర నర్సింలు,భీశ్వ కృష్ణయ్య,మందారం నరసింహులు,రాజేష్ లు మున్సిపల్ లో నూతనంగా ఎన్నుకున్న చైర్మన్ వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 23:** పాలకుర్తి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి జయంతి సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మహరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గారి ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహరాజ్ గారి బాటలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి..ఈ కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ కమిటీ మండల ఉపాధ్యక్షుడు కేలోత్ ప్రవీణ్ నాయక్ మరియు రేగులతండ గ్రామ ఉపసర్పంచ్ సోమన్న మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అక్రిడేషన్ కార్డుల వ్యవహారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా...

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**అర్హత గల జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలనీ షాద్ నగర్ టిడబ్ల్యుజేఎఫ్ కమిటీ వినతి**

**పాత పద్ధతుల్లోనే కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.డి ఖాజాపాషా వినతి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న బాధ్యతగల జర్నలిస్టులకు అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ప్రభుత్వ కార్డులు అందుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) డివిజన్ అధ్యక్షుడు జే రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్, రాకేష్, సాయి రెడ్డి, బూరుగుల రమేష్, మల్చలం రమేష్, షకీల్, రియాజ్, వానరసి జగన్, విష్ణు, రవితేజ, రాకేష్, శివ, ఆవుల రమేష్, సమీ, నరేందర్, భాస్కర్, శ్రావణ్ గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం స్వీకరించి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను ఆకలింపు చేసుకొని వారికి తగిన విధంగా గౌరవ మర్యాదలతో వారికి కావలసిన రీతిలో నూతన నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో మాదిరిగా విచ్చలవిడిగా ఎవరికి పడితే వారికి అర్హత లేని వారికి ఎంతో మందికి కార్డులు మంజూరయ్యాయని జర్నలిస్ట్ సంఘాలు ప్రభుత్వం తీసుకువచ్చాయన్న విషయాన్ని వివరించారు. ఇలాంటి సమయంలో ప్రక్షాళన చేపట్టి జర్నలిస్ట్ సంఘాల అనుమతి వారి సూచన సలహాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. నూతన నిబంధనల వల్ల ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపి, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తమ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులో సంబంధించిన అక్కడ వ్యవహారంలో ఎలాంటి వివాదాలు లేకుండా ఆయా సంఘాలతో మాట్లాడి మీడియా అకాడమీతో చర్చించి అందరికీ అర్హులైన వారికి కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనేక సందర్భాల్లో ముఖ్యమతి రేవంత్ రెడ్డి మీడియా విలువల గురించి ప్రస్తావించారని వాటిని అన్ని జనుల సంఘాలు ఆహ్వానించాయని తప్పకుండా విలువలతో కూడిన ప్రయత్నం చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడేషన్ కార్డులలో నియోజకవర్గస్థాయిలో కోత విధించకుండా హెడ్ క్వార్టర్ల పేర్లు వచ్చే విధంగా కార్డులు ఉండాలని కేవలం మండలాలను పేరు పెట్టడం ఒకటే సరికాదని నియోజకవర్గస్థాయిలో ఉన్న పేర్లను కూడా పట్టణ రూరల్ స్థాయి విలేకరులకు కూడా అక్కడేషన్ కదులు మంజూరు చేయాలని కోరారు.

# పంట నమోదు, రైతు రిజిస్ట్రేషన్‌ను పకడ్బందీగా నిర్వహించండి

**● వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి23:** పంట నమోదు, రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ రిజిస్ట్రేషన్) పక్డబందీగా నిర్వహించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ దిశలా మాటలు పలికారు.రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల ప్రకారం వ్యవసాయ విస్తరణ అధికారులు వాలంటీర్ల సహాయంతో గ్రామాల్లోకి వెళ్లి పంటల నమోదు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రైతు నమోదును వేగవంతం చేయాలని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. యూరియా కొరత లేకుండా అందుబాటు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ అదనపు సంచాలకురాలు రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 'రుక్మిణీ పరిణయం' నాటకం వైభవం



**రుక్మిణీ పరిణయం అంగరంగం**

**కనకమామిడి వారణాసి రామయ్య ప్రభువుల వార్షికోత్సవం**

**భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కళాజ్యోతి ప్రదర్శన**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** సద్గురు వారణాసి రామయ్య ప్రభువుల 84వ వార్షికోత్సవం సందర్భంగా కనకమామిడి గ్రామంలో శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ షాద్‌నగర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఘన కార్యక్రమాలు నిర్వహించారు. 22న ఆదివారం రాత్రి తడకమల రామచంద్ర రావు రచన, దర్శకత్వంలో 'రుక్మిణీ పరిణయం' పౌరాణిక పద్య నాటకం అంగరంగ వైభవంగా ప్రదర్శించారు. వికసించిన కళాజ్యోతి ప్రతిభలతో సభామండపం మార్మోగిన ఈ నాటకం గ్రామ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రధాన పాత్రల్లో పంపన వెంకటేశ్వర్లు, డా. శూలపాణి (ఆర్థోపెడిక్), డా. పిల్లట్ల లక్ష్మీకాంత శర్మ, వడ్ల రమేశ్ విశ్వకర్మ, వి. సూర్యప్రకాశ్ (అడ్వకేట్), బి. జగ్గయ్య, సూర్యనారాయణ (ఉపాధ్యాయులు), సురభి రమాలక్ష్మీ, సురభి హారిక పాల్గొన్నారు. సంగీతంలో హార్మోనియం – సురభి కొండలరావు, డోలక్ – మల్లారెడ్డి, దండు వెంకటేష్, ఆంజనేయులు, వారణాసి రామయ్య ప్రభువుల శిష్యులు, గ్రామ ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాటకం తర్వాత కళాకారు లకు శాలువాలు, మెమెంటోలతో సత్కారం జరిగింది.

# ప్రజల ప్రాణాలు కాపాడాలి





**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 23:** రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట ఆత్మకంగా అమలు చేస్తున్న ఆ లైవ్. అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తొర్రూరు.డి.ఎస్.పి కృష్ణ కిషోర్ మరియు తొర్రూరు సిఐ గణేష్ స్థానిక ఎస్సై పిల్లల రాజు అధ్వరంలో డోనర్స్ దంతాలపల్లి సర్పంచ్ పొన్నంటి బాలాజీ మరియు అల్లం చంద్రశేఖర్ గారి సహకారంతో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది

## వెంకన్నకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తొలి అక్షరం/ఆంధ్ర ప్రదేశ్: అన్నమయ్య జిల్లా:** పుంగనూరు శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా సోమవారం ఉదయం స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా సాయత్రం 06.00 గంటలకు ఆలయ మాడ వీధిలో సేనాధిపతి ఉత్సవం నిర్వహించి, 07.00 గంటల నుండి 08.30 గంటల వరకు ఆలయంలో విశ్వక్షేనారాధన, ఋత్విక్వర్ణం, కంకణ ధారణ, అంకురార్పణము, అర్చక బహుమానము తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా యాగశాల నందు కంకణ బట్టర్ శ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని కార్యక్రమాలలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఆలయ సిబ్బంది చెంగప్ప, ఉదయ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## 50వేల సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యం: జనసేన పార్టీ నేత కోలా సోమశేఖర్




**తొలి అక్షరం/ఆంధ్రప్రదేశ్: అన్నమయ్య జిల్లా:** 50 వేల సభ్యత్వలను నమోదు చేయడమే జనసేన లక్ష్యమని పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కోల సోమశేఖర్ తెలిపారు. పుంగనూరు పట్టణంలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చిన్న రాయల్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సోమవారం సమావేశం నిర్వహిం చారు. జనసేన పార్టీ నేత కోలా సోమశేఖర్ మాట్లాడుతూ పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ద్వారా కుటుంబానికి భరోసా లభిస్తుందన్నారు. నియోజక వర్గంలో 50వేల సభ్యత్వాలు నమోదు చేయడమే జనసేన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చిన్నా రాయల్, సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ, మణి, శివ, భార్గవ్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మన్నేపల్లి కుటుంబ సభ్యులు

- ఖమ్మం నేత్రనిధికి నేత్రాలు దానం
- నేత్రదాన ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేత



**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి 23:** గార్ల మండలం, కొత్త పోచారం గ్రామానికి చెందిన మన్నేపల్లి పూర్ణ చందర్ రావు ఇటీవల మృతి చెందడంతో ఖమ్మం నేత్రనిదికి నేత్రాలు దానంచేసి మన్నేపల్లి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. సోమవారం జరిగిన పూర్ణచందర్ రావు దశదిన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు నేత్రదాన ప్రశంసా పత్రం, జ్ఞాపికను, ఖమ్మం నేత్రనిధి బాధ్యులు పగడాల నాగేశ్వరావు, ఐ డొనేషన్ కౌన్సిలర్ పోరండ్ల హరి ప్రసాద్ ల చేతుల మీదుగా అందజేశారు. నవ తెలంగాణ పత్రిక ఖమ్మం మాజీ జనరల్ మేనేజర్ మన్నేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ... నేత్రదాన ప్రాముఖ్యతను వివరిస్తూ నేత్రదానం పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అందరూ సమాజం మీద అవగాహనతో నేత్రాలు, అవయవాలు, బాడీ వంటివి వైద్య కళా శాలకు డొనేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) ఆఫీసు ఇంచార్జి ఆర్.ప్రకాష్, స్వేచ్ఛ టీవీ రిపోర్టర్ చింతా కొండలు, మన్నేపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న.. షాద్‌నగర్‌లో డ్రైవర్లకు ఉచిత కంటి శిబిరం

### డ్రంక్ అండ్ డ్రైవ్‌కు గట్టి హెచ్చరిక.. 142 మందికి ఫ్రీ ఐ టెస్టింగ్

### డ్రైవర్లకు ఉచితంగా కంటి చూపు పై ప్రత్యేక శిబిరం ఏర్పాటు

### హాజరైన ట్రాఫిక్ డీసీపీ.శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్,మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్.

### పాల్గొన్న షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ,సీఐ విజయ్ కుమార్,ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 23:** వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలంటే ముందుగా మెరుగైన కంటి చూపు చాలా ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్క డ్రైవర్లు చెకప్ లు చేయించుకోవాలని సూచించారు ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్... రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్,అభయ్ సారధి కార్యక్రమాన్ని షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్,లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్., మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్, షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఐపిఎస్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్,పట్టణ సీఐ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఇందులో భాగంగా ముందుగా 142 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అనేది ఒక క్లిష్టమైన సమస్య.ఇది రోజు వారి జీవితాలను ప్రభావితం చేస్తుందని,దీనిని పరిష్కరించడానికి అవగాహనను వ్యాప్తి చేయడానికి మరియు సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం జాతీయ రహదారి భద్రత కార్యక్రమాలతో పాటు ప్రతి ఒక్కరు సురక్షితంగా వాహనాలు నడిపి క్షేమంగా గమ్యానికి చేరేలా ప్రతి ఒక్క పోలీసులు అటు వాహనదారులకు ఇటు డ్రైవర్లకు,ప్రజలకు అవగాహనా చేస్తూ కృషి చేస్తున్నారని అన్నారు.**డ్రంక్ అండ్ డ్రైవ్ అతిపెద్ద నేరం..** డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చాలా అతిపెద్ద నేరమని, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీతో పాటు అటు ప్రయాణికులకు ఇటు కుటుంబాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు వాహనదారులు డ్రైవర్ మద్యం పూర్తిగా మానేసి సురక్షితంగా వాహనాలు నడిపి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. నేడు మద్యం అనేది ఒక మహమ్మారిలా ప్రతి ఒక్కరిని ఆవహించి ఉందని తద్వారా మత్తులో ఎలా నడిపిస్తామో ఏం చేస్తున్నామో తెలుసుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు,మరణాలు, సంఘటనలు,దుర్ఘటన జరుగుతున్నాయని గుర్తు చేశారు.రహదారి భద్రత నిబంధనలను వారికి వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్



ధరించాలని,సిగ్నల్ జంపింగ్,అతివేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని అన్నారు. నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డిస్ట్రాక్టెడ్ డ్రైవ్, పని ఒత్తిడి వల్ల నిద్రపోతూ డ్రైవింగ్ చేయడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం,ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, డేంజరస్ డ్రైవింగ్ వీటి వల్ల జరిగే ప్రమాదాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టోల్గేట్ ఇంచార్జ్ ఎస్డి.ఇబ్రహీం,ట్రాఫిక్ పోలీసులు,రాయికల్ వాస్తవ్యులు శ్రీనివాస్, రామేశ్వరం వాస్తవ్యులు సురేష్, అన్నారం వాస్తవ్యులు రామకృష్ణ పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధికి బాటలు వేయాలి

- రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి
- చేవెళ్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సన్మాన సభలో పాల్గొన్న ప్రముఖులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి23:** చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు.సోమవారం చేవెళ్లలో జరిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన కౌన్సిలర్లు, బాధ్యతతో వ్యవహరిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి** ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ....స్థానిక సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు చొరవ చూపాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ...ప్రజా ప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు.మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, బొంతు రామ్మోహన్ తదితరులు ప్రసంగిస్తూ, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తురకకాశ ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించాలి

### పాలకులు మారిన తురకకాశ ముస్లింల బ్రతుకు మారడం లేదు

### సుత్తే, శానంతో వాళ్లు ఇంకెన్నాళ్లు జీవనం గడపాలి

### ప్రభుత్వం అందించే టూల్ కిట్స్ వాళ్ల బ్రతుకులు మార్చలేవు

### కంప్రెషర్లు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు సబ్సిడీపై అందించి వారిని ఆదుకోవాలి

### జమియతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ డిమాండ్

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 23:** దశాబ్దాలు గడుస్తున్నా, తెలంగాణ రాష్ట్రంలో పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా.. సంచార జీవులుగా పరిగణించబడే తురక కాశ ముస్లింల జీవన ప్రమాణాలు మాత్రం మారడం లేదని, ప్రభుత్వం అందించే వెయ్యి రూపాయల టూల్ కిట్, వారి జీవితాలను ఏమాత్రం మార్చబోదని జమీయతుల్ ఉల్లేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలలోని చేతివృత్తులకు అందిస్తున్న పథకాలను సంచార జీవులుగా ఉన్న ఈ తురక కాశ ముస్లింలకు వర్తింపజేయాలని కంప్రెషర్లు ట్రాక్టర్లు సబ్సిడీపై మినీ గూడ్స్ వాహనాలను అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. సుత్తి శానం వంటి టూల్ కిట్స్ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటూందని ఆరోపించారు. సబ్సిడీపై ఇచ్చే స్కూటీలతో వారికి ఏమాత్రం లాభం జరగదని చెప్పారు. గడచిన 25 సంవత్సరాలుగా తమ సంస్థ తరపున తాను, ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలీద్ కలిసి తురక కాశ ముస్లింల జీవన ప్రమాణాలను మార్చేందుకు



అలుపెరగకుండా కృషి చేస్తున్నామన్నారు. తురక కాశ ముస్లిం యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఉన్నత విద్య చదువులను ప్రోత్సహించి, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా డ్రైవింగ్, హోటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులను చదివే విధంగా ప్రోత్సహించామ న్నారు. వృత్తివిద్య కోర్సులతోపాటు ఇస్లామిక్ విద్యను సైతం అందించడంలో గత 25 సంవత్సరాలుగా తాము విశేషంగా కృషి చేసినట్లు చెప్పారు. విద్యకు దూరమై, బండ కొడుతూ, రెక్కల కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న తురక ముస్లింలను సంచార జీవులుగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, దళిత, గిరిజనుల మాదిరిగా వీరికి కాంప్రెషర్లు ట్రాక్టర్లు మినీ గూడ్స్ వాహనాలు సబ్సిడీపై అందించాలని కోరారు. అప్పుడే వీరి జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్న తురకకాశ ముస్లింలను పాలకులు పట్టించుకోవడంలో, వీరి కాలనీలను మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడంలో వీరికి పూర్తిస్థాయిలో విద్యను అందించడంలో, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టూల్ కిట్స్ వంటి పథకాలను మార్చి, సబ్సిడీపై గూడ్స్ వాహనాలు అందించే పథకాలను ప్రవేశ పెట్టే విధంగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.



# పెళ్లికోసం ఉదయ్‌పూర్‌కు

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగనుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయపూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహానికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు. మీరు ప్రేమగా పెట్టిన పేరు 'విరోష్'. మీ అందరి ఆశీర్వాదాలతో జంటగా మీ ముందుకు వస్తున్నాం. 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్" అంటూ ఎమోషనల్‌గా రాసుకొచ్చారు. ఉదయపూర్‌లో పెళ్లి అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఓ లగ్జరీ హోటల్‌లో వేడుకకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సమాచారం. లఅభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ కలల కపుల్ పెళ్లి వేడుక సోషల్ మీడియాలో మరింత సందడి చేయనుంది.

----------------


# త్రివిక్రమ్-వెంకి కాంబోలో ఎకె 47




టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట. 10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోందగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం. ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్-వెంకీ ఇప్పుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.

# ది ప్యారడైజ్ ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు





సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

# ఉస్తాద్ భగత్ సింగ్ సెకండ్ సింగిల్ కు విశేష స్పందన

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి రెండో పాట విడుదలైంది. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో విడుదలైన ఈ పాట యూట్యూబ్‌లో విశేష స్పందనతో దూసుకెళ్తోంది. ముఖ్యంగా పవన్ అభిమానులను ఈ పాట ఉర్రూతలూగిస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

దేవి శ్రీ ప్రసాద్ స్వరపరచిన ఈ పాటకు చంద్రబోస్ పవర్‌ఫుల్ సాహిత్యం అందించారు. 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే హుక్ లైన్‌తో మొదలయ్యే ఈ పాట, పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండటంతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో అభిమానుల మధ్య ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ, పవన్ గత రెండు దశాబ్దాలుగా మెడ పట్టుకోవడం ఒక మేనరిజంగా చేస్తున్నారన్నారు. దానికి మాట రూపం ఇస్తే బాగుంటుందని 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ రాశానని చెప్పారు. దాన్నే హుక్ లైన్‌గా తీసుకుని చంద్రబోస్ కేవలం 8 గంటల్లో అద్భుతమైన పాట రాశారని తెలిపారు. ఇది పవన్‌పై అవగాహనతో రాసిన పాట అని, దేవిశ్రీ పాటాభిషేకం చేస్తే, చంద్రబోస్ సిరాభిషేకం చేశారని ప్రశంసించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. చిత్రాన్ని ఈ ఏడాది మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పాటతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# నేను ఎక్కడ ఉంటే అదే నా ఇల్లు : శ్రుతి హాసన్

నటి, గాయని శ్రుతి హాసన్ 'ఇల్లు' అనే భావనపై తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇల్లు అంటే మ్యాప్‌లోని ఒక ప్రదేశం కాదని, అది ఒక లోతైన, వ్యక్తిగతమైన ఫీలింగ్ అని ఆమె అన్నారు. పలు భాషా చిత్ర పరిశ్రమల్లో పనిచేసిన అనుభవంతో, తనకు ఇల్లు అనే భావనపై అవగాహన పూర్తిగా మారిపోయిందని శ్రుతి తెలిపారు.

ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "నాకు ఇల్లు అంటే అస్సలు భౌగోళిక ప్రదేశం కాదని గ్రహించాను. చెన్నైకి వెళ్లినప్పుడు నాకు అనంతమైన ప్రేమ, సౌకర్యం లభిస్తాయి. ముంబైలో మరో రకమైన ప్రేమను పొందుతాను. హైదరాబాద్‌లో పనిచేస్తున్నందున ఇక్కడ భిన్నమైన అనుబంధం ఉంటుంది" అని వివరించారు. ప్రతి నగరం తనకు ప్రత్యేకమైన అనుభూతిని పంచిందని ఆమె చెప్పారు. అయితే కాలక్రమేణా ఒక ముఖ్యమైన విషయాన్ని గ్రహించానని ఆమె తెలిపారు. "నన్ను ఎక్కడైనా వదిలేసినా, నేను సౌకర్యాన్ని వెతుక్కోగలను. ఒక ప్రదేశం, అక్కడి ప్రజలు, సంస్కృతి గురించి తెలుసుకుని, అందులో నాకు నచ్చిన దాన్ని నా సొంతం చేసుకుంటాను. నిజానికి నేను ఎక్కడ ఉంటే అదే నా ఇల్లు" అని శ్రుతి పేర్కొన్నారు. నాలో నాకు సౌకర్యంగా లేనప్పుడు, సొంత ఇంట్లో ఉన్నా సరే అసౌకర్యంగానే అనిపిస్తుందని అన్నారు. "నాకు నేనే ఇల్లు అనే భావన నా మెదడులో బలంగా నాటుకుపోయింది. జీవితంలో దేన్నైనా ఎదుర్కోవడానికి ఇది నాకు గొప్ప భద్రతను, భరోసాను ఇచ్చింది. ఈ ఆలోచన స్వార్థంగా అనిపించినా, నాకు బాగా పనిచేసింది. నాన్న (కమల్ హాసన్) తప్ప మరే వ్యక్తి నాకు ఇల్లులా సౌకర్యవంతంగా అనిపించలేదు" అని శ్రుతి స్పష్టం చేశారు.





# అల్లువారింట పెళ్లి సందడి

## పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానం

అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్-నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ -నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు.